## ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు బదిలీ



ఎల్లారెడ్డి మార్చ్ 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయనను డీజీపీ ఆఫీస్?కు అటాచ్? చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎల్లారెడ్డిలో రెండేళ్ల తొమ్మిది నెలల పాటు విధులు నిర్వహించిన ఆయన శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారు. అందరిని వయోభేదం లేకుండా ప్రేమగా పలకరించే డి.ఎస్.పి శ్రీనివాసులు సార్ బదిలీ కావడం విచారకరం. కాగా ఆయన స్థానంలో ఎల్లారెడ్డి డిఎస్పీగా సూర్యాపేట సైబర్ క్రైం డీఎస్పీగా పనిచేస్తున్న శ్రీనివాస్ రానున్నారు. ఈయన గతంలోనూ కామారెడ్డి జిల్లాలో పని చేసినట్లు సమాచారం.

## డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



కూకట్ పల్లి, మార్చి 13, ప్రజా కలం ప్రతినిధి:

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్ లో పలు అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను తోటి కార్పొరేటర్లతో కలిసి వినతి పత్రం అందించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ఏవైతే అత్యవసరంగా అవసరమో వాటికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## ఎమ్మెల్సీ కవిత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి, మార్చి 13, ప్రజా కలం, ప్రతినిధి:

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా వారి నివాసంలో వివేకానంద నగర్ డివిజన్ మహిళా నాయకురాలతో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.



## 'జొన్న చేలల్లో పోలీస్ సైరన్' మోతలు




- ఏ చేన్లో చూసినా మెగా ఫోన్ లే దర్శనం
- జొన్న పంటను పక్షుల నుంచి రక్షించుకునేందుకు రైతన్నల వినూత్న ప్రయోగం
- ఒకసారి వాయిస్ రికార్డ్ చేసి పెడితే చార్జింగ్ అయిపోయేంత వరకు అరుస్తూనే ఉంటుంది
- ఆధునిక టెక్నాలజీని వాడుకుంటున్న అన్నదాతలు





ఎల్లారెడ్డి మార్చ్ 13 ప్రజా కలం ప్రతినిధి : ప్రస్తుతం మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న జొన్న చేలల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎటుచూసినా పోలీస్ సైరన్ మోతలే వినిపిస్తున్నాయి. పక్షుల బారి నుండి జొన్న పంటను రక్షించుకునేందుకు రైతన్నలు మెగా ఫోన్లను పంట పొలాల్లో వాయిస్ రికార్డ్ చేసి అమరుస్తున్నారు. దీంతో చార్జింగ్ అయిపోయేంత వరకు అవి మనుషుల మాదిరిగా అరుస్తూనే ఉంటాయి. ఈ శబ్దం విన్న పక్షులు జొన్న కంకులు తినకుండా వెళ్ళి పోతున్నాయి. గతంలో రైతులు నోటి ద్వారానే అరుస్తూ జొన్న పంటను పక్షుల బారి నుండి కాపాడుకునేవారు. కానీ ప్రస్తుత ఆధునిక సమాజంలో అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీని ఉపయోగించు కుంటూ రైతన్నలు తమ పంటలను కాపాడుకుంటు న్నారు.

ఈ మెగా ఫోన్లలో రికార్డు చేసిన వివిధ రకాల శబ్దాలు పక్షులను పంట తినకుండా పారదోలుతున్నాయి. ఇందులో ముఖ్యంగా పోలీస్ వెహికల్స్ కు అమర్చేటువంటి సైరన్ కుయ్ కుయ్ అంటూ వచ్చే శబ్దం ఎక్కువగా వినిపిస్తూ ఉంటుంది. రైతులు ఈ శబ్దాన్ని ఎక్కువగా రికార్డ్ చేసి ఉంచుతున్నారు. పట్టణాలకు చెందిన కొత్త వ్యక్తులు ఎవరైనా ఉదయం, సాయంత్రం వేళల్లో గ్రామాల్లోని శివారుల్లోకి వెళితే పోలీస్ సైరన్ మోతలు విని ఆశ్చర్యపోక తప్పదు.

ప్రస్తుత రబీ సీజన్లో ఎల్లారెడ్డి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో సుమారు 700 కుపైగా ఎకరాల్లో జొన్న పంటను సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. పెట్టుబడి ఎక్కువగా ఉండడం, నీళ్లు కూడా తక్కువగా అవసరం ఉండటంతో రైతన్నలు జొన్న పంట సాగు వైపు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు అని వారు తెలిపారు. దీనికి తోడు ప్రభుత్వమే మార్కెట్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మూడు వేలకు క్వింటాలు చొప్పున జొన్నలను కొనుగోలు చేస్తుండడంతో రైతన్నలు జొన్న పంట సాగు వైపు ఎక్కువ మక్కువ చూపుతున్నారు.

## ఆటో ఢీకొని వృద్ధుడి మృతి

ఎల్లారెడ్డి మార్చ్ 13 ప్రజా కలం ప్రతినిధి : ఆటో ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉ



న్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని సబ్దల్పూర్ గ్రామానికి చెందిన గడ్డం పోచయ్య (65) హెూలీ పండుగ సందర్భంగా తన ఇంటికి మటన్ తీసుకెళ్లేందుకు ఎల్లారెడ్డికి వచ్చారు. మటన్ తీసుకొని తిరిగి వెళుతుండగా, గాంధీ చౌక్ వద్ద మెట్రో షాప్ ముందు ఒక ఆటో అతివేగంగా వచ్చి వెనుక నుంచి పోచయ్యను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతిచెందారు. ఈ ఘటనపై మృతుని అన్న కుమారుడు గడ్డం లచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### తలసేమియా రోగుల కోసం TSCSతో కలిసి కేఫ్ నీలోఫర్

## ప్రత్యేక రక్తదాన శిబిరం

### శిబిరంలో 101 రక్త యూనిట్లను సేకరణ




హైదరాబాద్, మార్చి 13 (ప్రజాకలం ప్రతినిధి):

తలసేమియా సికిల్ సెల్ సొసైటీ (TSCS) హైదరాబాద్‌లోని లక్డికాపూల్‌లోని కేఫ్ నీలోఫర్‌లో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. TSCS జాయింట్ సెక్రటరీ M A అలీమ్ బేగ్, కేఫ్ నీలోఫర్ యజమాని & మేనేజర్ శ్రీ శశాంక్ అనుముల మరియు TSCS బోర్డు సభ్యుడు మొహమ్మద్ అమీన్ TSCS అంకితభావంతో కూడిన సిబ్బందితో కలిసి దాన శిబిరంలో పాల్గొన్నారు, ఇక్కడ సేకరించిన రక్త యూనిట్లను తలసేమియా రోగులకు ఉపయోగించనున్నారు. తెలంగాణలో తలసేమియా పరిస్థితి గురించి మరియు తలసేమియా రోగులకు రక్త మార్పిడి కోసం ముందుకు రావాల్సిన రక్తదాతల ఆవశ్యకత గురించి TSCS అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ శ్రీ శశాంక్ అనుముల, యజమాని నీలోఫర్ కేఫ్ మరియు ఇతర అతిథులకు వివరించారు. సేకరించిన రక్తాన్ని క్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరమయ్యే రోగులకు ఉపయోగిస్తారు.




**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X@SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండర్ ప్రకటన నెం.12 నుండి 15**
**DRM_W_HYB తేది: 11-03-2025**
PUB/0251/25

దిగువ తెలిపిన పనుల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భరత రాష్ట్రపతి తరపున 02-04-2025న 15.00 గం.వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

**టెండర్ నెం.**12_DRM_W_HYB_25. **పని పేరు:** హైదరాబాద్ డివిజన్:1.సికింద్రాబాద్-డోన్ సెక్షన్ (UP, DN & SL): పూర్తి ట్రాక్ రెనివల్-15.838 TKms పొడవు కొరకు సిటిఆర్ (సెకండరీ) మరియు యార్డ్ లైన్స్‌పై 2.542 TKms త్రూ రైల్ రెనివల్. 2. SC-DHNE సెక్షన్: చోర్డ్ లైన్: STPD A మరియు STPD B క్యాబిన్స్ మధ్య 0.73 కి.మీ పొడవు కొరకు త్రూ స్లీపర్ రెనివల్ (పి). **సుమారు విలువ:** రూ. 3,26,20,228, **బయానా:** రూ.3,13,100

**టెండర్ నెం.**13_DRM_W_HYB_25, **పని పేరు ఎ:** హైదరాబాద్ డివిజన్: MBNR వద్ద రన్నింగ్ రూమ్ నిర్మాణం-IRPSM ప్రాజెక్ట్ ఐడి-11.03.64.24.3.52.009, బి: హైదరాబాద్ డివిజన్: MBNR: స్టేషన్‌కు దగ్గర్లో గల మరియు కండిషన్ ప్రాతిపదికన 32000 లీటర్ల సామర్థ్యం గల ప్రస్తుతమున్న జిఆర్‌పి ట్యాంక్ రిప్లేస్‌మెంట్. IRPSM ప్రాజెక్ట్ ఐడి-11.03.53.24.3.52.001, సి: పనిపేరు: హైదరాబాద్ డివిజన్: వనపర్తి రోడ్: కండిషన్ ప్రాతిపదికన అదే సామర్థ్యం గల జిఆర్‌పి ట్యాంక్‌తో 5000 లీటర్ల సామర్థ్యం గల ప్రస్తుతమున్న ఆర్‌సిసి ట్యాంక్ రిప్లేస్‌మెంట్. IRPSM ప్రాజెక్ట్ ఐడి-11.03.53.24.3.52.004, **సుమారు విలువ:** రూ.4,03,14,066 **బయానా:** రూ.3,51,600

**టెండర్ నెం.**14_DRM_W_HYB_25. **పని పేరు:** హైదరాబాద్ డివిజన్: SLGD వద్ద స్టిల్ట్ ఫ్లోర్‌లో పార్కింగ్‌తో టైప్ VI M/s క్వార్టర్స్ (స్టిల్ట్+2 అంతస్తులు) 4 నెం.లు నిర్మాణం. **సుమారు విలువ:** రూ.6,69,32,272 **బయానా:** రూ.4,84,700

**టెండర్ నెం.**14_DRM_W_HYB_25, **పని పేరు:** హైదరాబాద్ డివిజన్: చిలకలగూడ మరియు కాచిగూడ అధికార పరిధిలో స్టాఫ్ క్వార్టర్స్ అనగా కోర్ట్ యార్డ్, ఎక్స్‌టీరియర్ సర్ఫేసెస్, టాయిలెట్స్, కిచెన్, రూఫ్ లీకేజెస్, అప్రోచ్‌లు, డోర్స్, విండోస్, పార్కింగ్ షెడ్స్, డ్రైనేజ్‌లు, ఫ్లోరింగ్ మరియు కిచెన్ కప్‌బోర్డ్స్ మెరుగుదలలు. **సుమారు విలువ:** రూ. 3,54,99,638, **బయానా:** రూ.3,27,500.

Sr.DEN/Co-ord/హైదరాబాద్

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**

## హైకోర్టు ఆదేశాలతో "హైడ్రా" కమిషనర్ రంగనాథ్ బహదూర్‌పల్లి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు సందర్శించి, పరిశీలించారు




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) హైకోర్టు ఆదేశాలతో ''హైడ్రా'' కమిషనర్ రంగనాథ్ బహదూర్‌పల్లి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు సందర్శించి, పరిశీలించారు. దుండిగల్ గండిమైసమ్మ మండలం బహదూర్‌పల్లి బాబూఖాన్ లేక్ఐడి 2856 చెరువు నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు, ఎ-బ్లాకులో 88 ఫ్లాట్‌లు(అపార్ట్‌మెంట్‌లో) ఉన్నట్లు సర్వేలో గుర్తించినట్లు సమాచారం. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు.. 17 గుంటల నాలా కబ్జాతో 95 విల్లాలు వరద విపత్తుకు గురైతుంది. సర్వే నివేదికని సహచట్టం కింద రెవెన్యూ అధికారులు బాధితులకు అందజేసిన విషయాన్ని మరిచి.. అక్రమార్కులకు హైకోర్టులో సమర్పించడానికి కొత్త నివేదికని సృష్టించి ఇరిగేషన్ అందజేశారు. హైకోర్టును ఆశ్రయించిన విల్లాల బాధితులు.. హైకోర్టు ఫిబ్రవరి 5న సమస్యను పరిష్కరించి నివేదిక పంపించాలని హైడ్రాకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గురువారం బహదూర్‌పల్లి గ్రామానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ... నిబంధనలకు విరుద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్టిన సహించేది లేదని హెచ్చరించారు. బాధితులకు న్యాయం చేసే దిశగా పనితనం ఉంటుందని వివరించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్, హైడ్రా అధికారులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ ఫోర్త్ ఫేస్ వెంచర్ టు సమస్యలను పరిష్కరించాలని వినతి

కూకట్ పల్లి, మార్చి 13, ప్రజా కలం, ప్రతినిధి:

కెపిహెచ్ బి కాలనీ ఫోర్త్ ఫేస్ వెంచర్ టూ కి సంబంధించి ఫైనల్ కాస్ట్ మరియు అధిక వడ్డీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు, నివాసితులు గురువారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ను జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఫోర్త్ ఫేస్ వెంచర్ టూ లోని ఫ్లాట్స్ కు హౌసింగ్ బోర్డ్ అధికారులు ఫైనల్ కాస్ట్ విషయంలో అధికంగా రేటు నిర్ణయిస్తున్నారని, వడ్డీ సైతం అధికంగా వేస్తూ తమను ఆందోళనకు గురి చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని రమేష్ కు వారు విజ్ఞాపన పత్రం అందజేశారు. దీనిపై రమేష్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను మంత్రి దృష్టికి, అవసరమైతే సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తానని బాధితులకు హామీ ఇచ్చారు. దీంతో నివాసితులు హర్షం వ్యక్తం చేశారు.



## స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి: బిఆర్ఎస్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆరవ డివిజన్ అధ్యక్షుడు ఉప్పు జస్వంత్ అధికారులను కోరారు. గురువారం ప్రగతినగర్ స్మశానవాటిక & అంత్యక్రియల సమస్యల గురించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీని కలిసి వినతి పత్రం అందజేశారు. కమిషనర్ 10 రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్ఎంసి ఆఫీసులో సంబంధిత వ్యక్తుల ఫోన్ నంబర్స్ బోర్డులను ఏర్పాటు చేస్తామని, ప్రగతినగర్ స్మశానవాటిక సమీపంలో నోటీసు బోర్డులు, అంత్యక్రియల ఛార్జీల గురించి సమాచార బోర్డు, నీటి పనులు, వాచ్‌మెన్ మరియు అంత్యక్రియలకు సంబంధించిన సంప్రదింపు ఫోన్ నంబర్ల సమాచారం , మరణ ధృవీకరణ పత్రాల కోసం రసీదు పుస్తకం ప్రగతినగర్ స్మశానవాటికకు సంబంధించి ఏవైనా ఇతర సమస్యలు ఉంటే వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని మేనేజర్ జయరాజుని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ 6వ డివిజన్ యూత్ అధ్యక్షుడు సాయి కుమార్, ఎలీషా, మణికంఠ, సాయి, మహేష్ లు పాల్గొన్నారు.



Andhra Pragathi Grameena Bank

National Divyangjan Finance & Development Corporation

# దివంగులకు సామాజిక న్యాయం,సాధికారత

## ఎన్డీఎఫ్డీసీతో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఒప్పందం

## దివంగులకు 50 లక్షల ఆర్థిక సాయం

కంటోన్మెంట్ మార్చి 13 (ప్రజాకలం ప్రతినిధి):

దివ్యాంగులకు రాయితీ వడ్డీ రేటుతో కూడిన ఆర్థిక సాయం చేసేందుకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ముందుకు వచ్చింది. సుమారు 50 లక్షల రూపాయల వరకు ఋణం పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇలా ఆర్థిక సహాయం పొంది, స్వయం ఉపాధి కల్పనకు ఎంతగానో ఉపయోగ పడనుందని వెల్లడించారు.దేశవ్యాప్తంగా వికలాంగుల సాధికారతకు జాతీయ దివ్యాంగజన ఆర్థిక అభివృద్ధి సంస్థ అండగా నిలుస్తుందని చీఫ్ మేనేజర్ హెచ్. వేణుగోపాల్ రావు స్పష్టం చేశారు.ఆంధ్ర గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ రంజీత్ కుమార్,ఎన్డీ ఎఫ్డీసీ మధ్య ఒప్పందం కుదిరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆర్కె.పురం,మార్చి 13(ప్రజా కలం):

రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు



వేడుకలు ఆర్ కె పురం వాసవి కాలనీ లోని ఆయన నివాసం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేప భాస్కర్ రెడ్డి హాజరై ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిలుక ఉపేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయన నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రాజకీయ జీవితంలో ప్రజల కొరకు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అప్పుడే ప్రజలు మన్ననను పొంది వారి మనస్సుల్లో చిరస్థాయిగా నిలుపుకుంటారని అన్నారు.చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనునిత్యం ప్రజలకు సేవ చేయడానికి అంకితమై ఉంటానని, ఆపద ఉందంటే అర్ధరాత్రి తలుపు తట్టిన వస్తానని తెలిపారు. మరి జీవితం ప్రజాసేవకే అంకితం అని మనో: వేదన వ్యక్తం చేశారు. అనంతరం చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేపించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్

మల్కాజిగిరి,మార్చి 13(ప్రజా కలం ప్రతినిధి)

జిహెచ్ఎంసి నుండి డివిజన్ అభివృద్ధికి కోటి రూపాయలు నీధులను మంజూరు చేయించిన మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని గురువారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వారి క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నిధులు లేక దశాబ్ద కాలంగా గౌతమ్ నగర్ లో పలు కాలనీలలో



మౌలిక వసతులు పెండింగ్ లో ఉండిపోయా అన్నారు.విషయం ఎమ్మెల్యే కు తెలుపగా ఎమ్మెల్యే జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసి సమస్య వివరించడంతో గౌతమ్ నగర్ డివిజన్ కు కోటి రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు కార్పొరేటర్ చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతమ్ నగర్ డివిజన్ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు సైతం తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్,బైరు అనిల్, నర్సింగ్ రావు,కిట్టు,మర్రి శీను తదితరులు ఉన్నారు.

# అగ్నివీర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

## ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ నీలా చంద్రం.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 13.

భారత సైన్యంలో 2025-26 సంవత్సరానికి అగ్నివీర్ విభాగంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రిటైర్డ్ ఆర్మీ నీల చంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నివీర్ విభాగంలో జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్, ట్రేడ్స్ మెన్ విభాగాలలో పోస్టులు భర్తీ చేయనున్నట్లు సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ప్రకటనలో తెలిపిందన్నారు.



ఈనెల 12 నుంచి ఏప్రిల్ 10 మధ్య ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. జూన్ నెలలో ఆన్లైన్ పరీక్ష ఉంటుందన్నారు. దరఖాస్తుదారులు తమ అర్హతలను బట్టి ఏవైనా రెండు కేటగిరీలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. 2004 అక్టోబర్ 1 నుంచి 2008 ఏప్రిల్ 1న మధ్య జన్మించిన పెళ్లికాని పురుషులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. నియామక ప్రక్రియ పారదర్శ కంగా, ప్రతిభ ఆధారంగా జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత యావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

ఇబ్రహీంపట్నం, మార్చి 13(ప్రజా కలం)

బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలని, విశ్వ విద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలనిటి ఎ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని అఖిల భారత విద్యాపరిషత్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ దొంతగోని శివ కృష్ణ మాట్లాడుతూ.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తున్నదని విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నదని అన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించి, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని, చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు బీసీ,ఎస్సీ,ఎస్టి బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే,వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయల ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయి.ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారు.విద్యను పూర్తి చేసిన విద్యార్థులు



సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కొన్ని నెలల క్రితం ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయి, ఇప్పుడు బకాయిలను విడుదల చేయకపోతే సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తామని అంటున్నాయి. అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది చాలా దారుణం అని విశ్వ విద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపరించిందని అన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారు. కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ముక్కు పచ్చలారని పిల్లల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కింది, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యంగా జరుగుతున్నది. చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు, ఐటిఐ కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారు. రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయి, పార్ట్ టైం, కాంట్రాక్టు ఫ్యాకల్టీయే దిక్కైంది, కొన్నిచోట్ల పాఠాలు చెప్పకుండానే పరీక్షలు పెట్టే పరిస్థితి దాపురించిందంటే పరిస్థితి ఎంత దారుణంగా వుందో అర్థం చేసుకోవాలి.3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలతో నెట్టుకొస్తున్నారు. యూనివర్సిటీలకు వీసీ లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలక మండళ్ళను మాత్రం నియమించకుండా చోద్యంచూస్తున్నది.రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఐటిఐ , వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లతోనే బోధన నడుస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సమయం లో అనేక హామీలు, గ్యారెంటీ లు ఇచ్చి అధికారం లోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను, నిరుద్యోగులను నట్టేటముంచిందని అన్నారు . అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నది. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నది తప్పితే కొత్త నోటిఫికేషన్ల విడుదలకు చర్యలు తీసుకోవట్లేదు.యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డులను యువతకు జారీ చేస్తామని, విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని హెచ్చరించారు. ప్రొఫెషనల్ కోర్సులను అందిస్తున్న ప్రైవేటు, అటానమస్ కళాశాలల్లో ఫీజులు పెంపునకు ప్రతిపాదించిన టి ఎ ఎఫ్ ఆర్ సి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఈ నిర్ణయం వల్ల యాజమాన్యాలు విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తూ, ఉన్నత విద్యను పేద వర్గాల విద్యార్థులకు దూరం చేస్తున్నాయి, మెరిట్ విద్యార్థులు అధిక ఫీజుల కారణంగా ఆయా కళాశాలల్లో సీటు పొందలేకపోతున్నారు.వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యా రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని,టి ఎ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నామని తెలిపారు. లేకపోతే విద్యార్థి , నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్కిరి మహేష్, శంషాబాద్ విభాగ్ కన్వీనర్ , సూర్య ప్రకాష్, ఎల్బీనగర్ విభక్ కన్వీనర్ శ్యామ్ కిరణ్, స్టేట్ లా ఫోరం కన్వీనర్ మల్లగిడి సాయి చరణ్, మహేశ్వర నగర్ కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా బోధన

## - లక్ష రూపాయల వ్యయంతో కోమటిబండ ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు అందజేసిన దాతను సన్మానించిన డీఈవో శ్రీనివాస్ రెడ్డి

గజ్వేల్:13 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు రూ. లక్ష విలువైన బెంచ్ లను అందజేసిన ధూమ్ పద్మమ్మను ఆయన సన్మానించారు. అలాగే గ్రామానికి చెందిన ఉబ్బని ఆంజనేయులు విద్యార్థుల కోసం బహుకరించిన స్టీల్ వాటర్ బాటిల్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పరిస్థితులు మారిపోయాయి అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన జరుగుతుందన్నారు. ప్రాథమిక విద్య నుండే చిన్నారులు ఇంగ్లీష్ లో మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రోత్సహించాలన్నారు. కార్పొరేట్లో వేల రూపాయలు ఖర్చుపెట్టి పొందే విద్య, వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తున్నాయన్నారు. విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలలో అన్ని రకాలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా పాఠశాలలో అవసరమైన మౌలికవస్తులు కల్పించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అవసరాలు తెలుసుకొని గ్రామాలలో విద్యార్థులను ప్రోత్సహించడానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో పాఠశాలకు మరింత సహకార అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అలీ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజుగౌడ్, నర్సింలు, మాజీ సర్పంచ్ తుమ్ శేఖర్ పటేల్, నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఓయూ లో ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు




మల్కాజిగిరి,మార్చ్13 (ప్రజా కలం ప్రతినిధి)


తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను ఓయూలో బిఆర్ఎస్ వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య ఆద్వర్యంలో మొక్కలు నాటి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ ప్రపంచానికి తెలంగాణ సంస్కృతిని చూపించిన వ్యక్తి కవిత అని కొనియాడారు.ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో మహిళలను చైతన్య పరుస్తూ ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగను వ్యాపింప చేసిన వ్యక్తి అన్నారు.కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో కామరెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చినటువంటి హామీలపైన 14 నెలలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీల హక్కుల కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంల టిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు పివీగౌడ్, నరేష్,శ్రీను నాయక్,అర్జున్. నాగరాజు,నాగేందర్ కోదాటి, బాలెంలా అవినాష్ , శ్రీకాంత్. సందీప్,సాయి గౌడ్,పవన్ దేవన్ష్,రాఘవ్,నవీన్,వినోద్, రాకేష్,మురళి,తిరుపతి, అనిత,వినీత,ప్రభాకర్, అనిల్,మిథున్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శం

మల్కాజిగిరి,మార్చ్13(ప్రజా కలం ప్రతినిధి)

సంస్కృతంలో ఉన్న రామాయణన్ని పండితుల నుంచి సామాన్య ప్రజల వరకు అర్థమయ్యే రీతిలో అచ్చమైన తెలుగులో రచించిన మహాఖ్యాతి మొల్ల మాంబకే దక్కుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.మొల్ల జయంతి సందర్భంగా ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. కడప జిల్లాలోని నిరుపేద కుమ్మరి కుటుంబంలో 14వ శతాబ్దంలో జన్మించినదని అన్నారు.చిన్నతనం నుంచే రాముడుపై దైవభక్తి ఉండడం వల్ల రామాయణం రాయాలనే ఆలోచన భీజం బాల్యం నుంచే పడిందని అన్నారు.ఒక శూద్ర స్త్రీ రామాయణన్ని రాయడం ఆరోజుల్లో బ్రాహ్మణులు జీర్ణించుకోలేక పోయారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్,తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, మాలమహానాడు అధ్యక్షుడు చంద్ర మోహన్ రాయ్,ఓయు జెఏసి నేత అజయ్ సామ్రాట్, కుమ్మరి రాము పాల్గొన్నారు.






## బదిలీపై వెళ్తున్న డిఎస్పీకి సన్మానం చేసిన నేతలు...

ఎల్లారెడ్డి మార్చ్ 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి డిఎస్పీగా గత రెండున్నర సంవత్సరాలకు పైగా పనిచేసి బదిలీపై వెళ్తున్న శ్రీనివాసులను స్థానిక నాయకులు పూలమాల, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గురువారం రాత్రి డిఎస్పీ కార్యాలయానికి వెళ్లినవారు ఆయనకు సన్మానం చేసి మాట్లాడారు. ఇప్పటివరకు డిఎస్పీగా ఆయన ప్రజలకు అందించిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల మాజీ జెడ్పిటిసిలు గయాజుద్దీన్, జయరాజ్, మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గజ్వేల్ మండలం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో 585 వ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

గజ్వేల్:13 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మండలం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు కుమ్మరి సంఘం నాయకులు గురువారం గజ్వేల్ పట్టణంలో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కుమ్మరి సంఘ నాయకులు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే తెలుగులో రామాయణాన్ని



రచించిన కుమ్మరి బిడ్డ కవయిత్రి మొల్ల స్ఫూర్తి దాయకమని అన్నారు. అనంతరం కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గజ్వేల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు తూముకుంట నర్సారెడ్డి మరియు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులకి గజ్వేల్ మండల కుమ్మరి సంఘం పనులు త్వరగా పూర్తి కావాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొలిచెలిమె స్వామి గజ్వేల్ మండల అధ్యక్షుడు నాగపురి బాబు, ప్రధాన కార్యదర్శి తొవ్వల యాదగిరి, కోశాధికారి నాగపురి మహేష్, ఉపాధ్యక్షులు కొలిచేల్మే మల్లేశం, సత్యనారాయణ, వడ్డేపల్లి యాదగిరి, కానుగుల విట్టల్, కొలిచేలీమె స్వామి, బాయికాడ యాదగిరి దాకురి వీరేశం, సింగాటం నాగులు,సింగాటం రాములు కుక్కునూరి శేఖర్,టీచర్ సింగాటం కరుణాకర్, ఎనగంటి దశరథం, ఇనగంటి మల్లేశం దాకూరి బాలచంద్రం నాగరాజు ఆర్ఎంపి, కొలిచెలమే నరేష్, కొండల్, కొలిచెలిమే, నరేష్,బోనకొండ స్వామి నాగపూర్ సిద్ధులు, శ్రీగిరిపల్లి నర్సింలు తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## స్వాధీనం చేసుకున్న జెలిటెన్ స్టిక్స్

### యాదిగిరిగుట్టలో అక్రమ బ్లాస్టింగ్ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### జలీటన్ స్టిక్స్ స్వాధీనం చేసుకున్న ఎస్ఓటి పోలీసులు





యాదగిరిగుట్ట, మార్చి 13 ( ప్రజా కలం ప్రతినిధి)

యాదగిరిగుట్ట సమీపంలో అక్రమంగా బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి జెలెటిన్ స్టిక్స్ ను ఎస్ పోటీ పోలీసులు గురువారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా బ్లాస్టింగ్లకు పాల్పడుతున్న వ్యక్తి నుండి 350 జలీటన్ స్టిక్స్ ను ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించగా సదరు వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

## "యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ యం డాక్టర్ శిల్పిని ఆకస్మిక తనిఖీ....." "సమయపాలన పాటించాలని, ప్రజలకు సేవలు అందించాలని ఆదేశం"

యాదాద్రి భువనగిరి: మార్చి 13 ( ప్రజా కలం ప్రతినిధి)

చౌటుప్పల్ బీడీకే, లింగోజిగూడెం లింగారెడ్డిగూడెం లలోని ఏ. ఏ. ఎం. ఎస్., తంగడపల్లి పీహెచ్సీ లను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్



శిల్పిని ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి సమయపాలన పాటించాలని సూచించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఓ.పి. సంఖ్య పెంచాలని, టి డి డయాగ్నస్టిక్ పరీక్షలు, ఎన్ సి డి స్క్రీనింగ్ కార్యక్రమాలను నిర్వర్తించాలని, డెలివరీలు పెంచాలని, సకాలంలో ఇమ్యునైజేషన్ చేయాలని, సరిపోయే మందులను పేషంట్లకు ఇవ్వాలని, అవసరమైన మందులను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పేషంట్లతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మందుల పంపిణీ పరీక్షలు, టెస్టులు, స్క్రీనింగ్, నెలవారి పంపిణీ మందులు, డెలివరీ విషయంలలో సేవలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.



## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మల్కాజిగిరి,మార్చ్13(ప్రజా కలం)

మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని,భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ ప్రీమియర్ లీగ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఐదు రోజుల పాటు జరగనున్న పోటీలకు, మొదటి రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ క్రీడలు నిర్వహిస్తున్న ఏఐవైఎఫ్ బృందాన్ని వారు అభినందించారు.క్రీడలు శరీర ఎదుగుదలకు,మానసిక స్థైర్య పెంపుదలకు ఉపయోగపడుతుందని వారు అన్నారు.భగత్ సింగ్ కు మన దేశం ఏమి చేసిందని ఆలోచించకుండా దేశానికి భగత్ సింగ్ చేసిన నిస్వార్థ సేవలను గుర్తించాలని, తద్వారా భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడిస్తే సామాజిక స్పృహ అలవర్చుకోవచ్చని వారు ఉద్ఘాటించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని అభివృద్ధి పర్చడానికి కృషి చేస్తుందని వారు అన్నారు. విద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ఆవ్యాసనాల వల్ల మానసిక ఒత్తిడి తెచ్చి కుటుంబాలకు, సమాజానికి దూరం అయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కె.ధర్మేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్,ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్,ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్,కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్,హేమంత్,బాలు, విజయ్,సీపీఐ హైదరాబాద్ జిల్లా నేత చెట్టుకింద శ్రీనివాస్ తో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ,బిసి కులగణన సభను విజయవంతం చేయాలి


### మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి

అడ్డగూడూరు/మార్చి 13(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్చి 16న తుంగతుర్తి లో జరగబోయే ఎస్సీ వర్గీకరణ బిసి కులగణన సభను విజయవంతం చేయాలని అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు, అనంతరం మండల అధ్యక్షుడునిగా ఎన్నికైన జోజి కి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సన్మానం చేశారు,ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, రాష్ట్ర టిపి సిసి నాయకులు ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి,మోత్కూర్ డైరెక్టర్ బాలెంల విద్యా సాగర్,చిత్తలూరు సోమయ్య, మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతు, మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కోటమర్తి మాజీ సర్పంచ్ చిప్పలపల్లి బాలు, వెల్దేవి గ్రామ శాఖ అధ్యక్షుడు మంటిపేల్లి గంగయ్య, యూత్ కాంగ్రెస్ సభ్యులు మందుల సోమయ్య, మరియు వివిధ గ్రామల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట నూతన ఎంఈఓ గా కమలాకర్ బాధ్యతలు స్వీకరణ



శామీర్ పేట / మార్చ్ 13 ( ప్రజా కలం ప్రతినిధి ) :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షామీర్‌పేట్ మండల విద్యాధికారి (ఎంఈఓ - ఎఫ్ఎసీ) గా బొమరాశిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. కమలాకర్ బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల విద్యా సంచాలకుల ఉత్తర్వుల మేరకు, ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న తూముకుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. వసంతకుమారి పదవీ విరమణ నేపథ్యంలో ఈ తాత్కాలిక నియామకం జరిగింది. విద్యా విభాగ పనితీరు మెరుగుపరిచే లక్ష్యంతో, పాఠశాలల పర్యవేక్షణను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఈ నియామకం చేసినట్లు అధికారులు తెలిపారు.

## జిల్లా ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)మార్చ్ 13:

హోళీ పండుగను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

## సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా హోళీ సంబరాలు

మెదక్ మర్చి 13(ప్రజాకలం ప్రతినిధి)మెదక్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో విద్యార్థులు ఉపాధ్యాయులు రంగులు చల్లుకొని హోళీ పండగను ఘనంగా జరుపుకున్నారు. హోళీ పండుగను విశిష్టతను గుర్తు చేసుకొని పండగ



జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు ఆనంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మా పాఠశాలలో హోళీ పండగ సంబరాలు జరుపుకున్నామన్నారు. శుక్రవారం జరగబోయే హోళీ పండుగను జాగ్రత్త వహించాలని విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా చెరువులోకి వాగులోకి వెళ్లి ప్రమాదలు కోరి తెచ్చుకోవద్దని విద్యార్థులకు సూచించారు.కెమికల్ తో తయారు చేసిన రంగులు వాడకూడదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆచార్యులు చంద్రశేఖర్, సద్గుణ, అవంతి, నందకిషోర్, సుజాత, వందన, మాధురి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సైలెన్సర్ లేకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేయండి:రవీందర్ ముదిరాజ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బైకులకు సైలెన్సర్ లేకుండా తిరుగుతున్న




వాహనాలను సీజ్ చేయాలని పర్యావరణ, సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజ్ అధికారులను కోరారు. గురువారం సూరారం ట్రాఫిక్ పోలీసు సిఐ శ్రీనివాస్ కి పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యాకర్త కోలా రవీందర్ ముదిరాజ్ కలిసి సూరారం కాలనీ మెయిన్ రోడ్లపై సైలెన్సర్ లేకుండా యువకులు ఓవర్ స్పీడ్తో ప్రజలను భయ బ్రాంతు లను చేస్తున్నారని ఈ సందర్భాల్లో చిన్నపిల్లలు భయపడి నిద్రా లేకుండా ఆసుపత్రి పాలవుతున్నారని గుర్తు చేశారు. కావున ఇట్టి వారిని త్వరగా అరెస్టు చేయాలని వాహనాలను సీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమములో రవీ చారి, శ్రీనివాస్ సిఐ స్పందిస్తూ త్వరలోనే దీనిపై స్పెషల్ డ్రైవ్ లు పెట్టించి ఆరెస్టే చేస్తామని కోర్టుకు పంపిస్తామని తెలిపారు. తదుపరి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామని ఎవరైనా ఇటువంటి వాహనాలను కనబడితే ట్రాఫిక్ పోలీసులకు తెలియజేయాలని వెంటనే వారిని, కోర్టుకు పంపిస్తమని సిఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.



## అధైర్య పడవద్దు అండగా ఉంటా:కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర NSUI కార్యదర్శి రాకేష్ ముదిరాజ్ ని శాలువాతో సత్కరించారు. ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు అధైర్య పడవద్దు అండగా ఉంటానన్నారు. ఎంతమంది కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రజా శ్రేయస్సే మా సంకల్పం అన్నారు. ఇంటింటికి ఇందిరమ్మ పాలన అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నియోజవర్గంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కెకెఎం ట్రస్ట్ చైర్మన్ & కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ బహదూర్ పల్లి ఎంఎం గార్డెన్స్ లో జరిగిన నిర్జోగి పద్మ కుమారుని రీసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. అనంతరం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆశీర్వదించారు

# గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 13: యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడిరచారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, జిల్లాలోని ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏ.టీ.సీ కేంద్రాల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను సోమవారం లోపు పంపిస్తామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ ఆధారిత, విత్తన శుద్ధి పరిశ్రమలకు అనుగుణంగా ఏటీసీ కేంద్రాలలో కోర్సులను ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. జూమ్ మీటింగ్‌లో సంబంధిత శాఖల అధికారులు, ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.




## మొదటి నుంచి ఉన్నత లక్ష్యం నిర్దేశించుకోని చదవాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 13:

విద్యార్థులు మొదటి నుంచి ఒక ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని లక్ష్యం చేరుకోవడానికి ప్రతి రోజు ప్రణాళిక ప్రకారం సమయం కేటాయించి లక్ష సాధన కోసం శ్రమించి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని మోటివేషనల్ స్పీకర్ తుమ్మల మహేష్ కుమార్ విద్యార్థులకు ప్రేరేపణ కలిగించారు. మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నిర్వహించిన మోటివేషనల్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయము కావున చదువుతోపాటు, ఆరోగ్య విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చరవాణి కి అంకితమై సమయం వృధా చేయకుండా సమయం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఏకాగ్రతతో చదివి 100% ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ప్రేరేపణ కలిగించారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కూతలు కుస్తే తాట తీస్తాం

### -హరీష్ రావు, కవితను హెచ్చరించిన మానాల మోహన్ రెడ్డి (జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు )



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 13: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు & రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి నిజామాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి గారితో కలిసి గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పై మాట్లాడిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీష్ రావ్,ఏమ్మెల్సీ కవిత గాని రేవంత్ రెడ్డి గారిపై వాడిన భాషను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆరోగ్య పరిస్థితి ఇదే విదంగా కొనసాగుతె ఇంకోదిగా ముందుకు వెళ్లే పరిస్థితి అంటే మార్చురికి పోయే పద్ధతిలో మాట్లాడారు. రేవంత్ రెడ్డి చెప్పిన సామెతలు బహుశా హరీష్ రావు గానీ, కవితకు గాని పల్లెటూరులో వాడే సామెతలు తెలవవు. సాధారణంగా పల్లెటూరులలో ఊరుకి దూరం అవుతున్నావ్ కాటికి దెగ్గర అవుతున్నవ్ అనే సామెతను ఉదాహరణగా మాట్లాడకుంటారు.

దీనే రేవంత్ రెడ్డి చావు అనే పదం బాగుండదని మార్చురి అని వాడారు. దీని అర్థం కెసిఆర్ కు మాత్రం తెలుసు. కానీ ఇవి తెలువని హరీష్ రావు ఎర్రి లేసిన కుక్క లాగా హరీష్ రావు మాట్లాడారు. ఈ రాష్ట్రము లో 14నెలల కాలంలో జరిగిన అభివృద్ధి గురించి గాని, సంక్షేమ పథకాలపై మీకు దమ్ము, దేర్యం ఉంటే అసెంబ్లీ వేదికగా మాట్లాడండి. అంతే కానీ మీ బామ్మరిదీ పైన, మీ మరదలు పైన ఆధిపత్యం కోసం నువ్వు చేసే వ్యాఖ్యలు ఉన్నాయో వాటిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈరోజు నిజముగా కెసిఆర్ ను మార్చురికి పంపాలనుకుంటుంది ఎవరు బీజేపీ కోవర్ట్ గా కెసిఆర్ కొడుకును, కూతురును హింసిస్తే, ఆ హింసకు తట్టుకోలేక కెసిఆర్ చనిపోతే,ఆ బీజేపీ పార్టీని పట్టుకొని ఏదయితే తమిళనాడు లో జయలలిత పార్టీని ఎట్లయితే బీజేపీ చేరదీసిందో అట్లనే ఇక్కడ కూడా చేసే ఆలోచన హరీష్ రావుదని ఇవన్నీ కూడా ప్రజలు, పత్రికల్లో వస్తున్నవే తప్ప మా కాంగ్రెస్ పార్టీ అన్న మాటలు కాదని హరీష్ రావును విమర్శించారు. నిజంగా నీకు దమ్ము ఉంటే పిచ్చి కుక్క లాగా అరవకుండా, మీరు పాలించిన 10సంవత్సరాలలో అవినీతి పై కానీ మేము అధికారంలోకి వచ్చిన ఈ 14నెలల కాలంలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా వుండాలే తప్ప గుంట నక్క లాగా, పిచ్చి కుక్క లా మాట్లాడిన నీ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ రాష్ట్రము లో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అసెంబ్లీ లో గవర్నర్ గారి ప్రసంగంలో ఈ రాష్ట్రము ఏ విధంగా ముందుకు వెళ్తుందో స్పష్టంగా తెలపడం జరిగింది. మరో పక్క మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణ మాపి, బోనస్, గ్యాస్ సిలిండర్ కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి పథకాలను ప్రజలకు ఇస్తూ, మరో పక్క గత 10సంవత్సరాలనుండి మీరు చేసిన అప్పులను కడుతు, ఈ రాష్టాన్ని ముందుకు తీసుకెళ్తునం.

బుధవారం అసెంబ్లీలో మాట్లాడిన గవర్నర్ కాంగ్రెస్ కార్యకర్తలా మాట్లాడరని అంటున్నారు మరి మీరు అధికారంలో వున్నప్పుడు బీజేపీ కార్యకర్తల మాట్లాడరా అని విమర్శించారు. గవర్నర్ గారు ప్రభుత్వం ఇచ్చిన సమాచారాన్ని చదివారు. గవర్నర్ తన యొక్క బాధ్యతను నిర్వహించారు. పది సంవత్సరాలనుండి అక్రమంగా సంపాదించిన సొమ్ము ఒక్కొక్కటిగా బయటకు వస్తుంటే ఇలాంటి ఆరోపణలు రేవంత్ రెడ్డి గారిపై చేస్తుంటే ఊరుకునేది లేదని, బీజేపీ కోవర్ట్ ఐనా హరీష్ రావును తీవ్రంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేందర్,అగ్గు బోజన్న,బాగా రెడ్డి,కనపూర్ లింగం, దుబ్బ నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టి.టి ఇన్స్పెక్టర్ రబీనా కు తెలుగు ముంబైకర్ల ప్రశంసలు

ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 13:

ఇటీవల ముంబైలో రుబీనా అకీబ్ ఇనామ్‌దార్ ద్వారా రికార్డ్-బ్రేకింగ్ టిక్కెట్ చెకింగ్ పనితీరుకు ప్రశంశలు పొందుతున్నారు. నగరంలో సెంట్రల్, వెస్ట్రన్, హార్బర్ లైన్లో నడిచే రైళ్ళల్లో ప్రతి రోజూ లక్షల మంది ప్రయాణిస్తుంటారు. అందుకే ఈ లోకల్ రైళ్ళను "ముంబై లైఫ్ లైన్" అని అంటారు. ఐతే ముంబై డివిజన్‌లోని తేజస్విని -2 బ్యాచ్‌కు చెందిన ట్రావెలింగ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్ (టిటిఐ) రుబీనా ఒక అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఒకే రోజు టిక్కెట్ చెకింగ్ పనితీరులో కొత్త రికార్డు సృష్టించారు. ఈ విశేషమైన రోజున ఆమె మొత్తం 150టిక్కెట్ లేని కేసులను గుర్తించింది. జరిమానాలు పెనాల్టీల ద్వారా మొత్తం 45,705 రూపాయల్ని ఆకట్టుకునే ఆదాయాన్ని ఆర్జించింది. వీరిలో 57మంది సాధారణ కంపార్ట్మెంట్ ప్రయాణికులు ఫస్ట్ క్లాస్ టిక్కెట్లు లేకుండా ఏసి, ఫస్ట్ క్లాస్ బోగిల్లో ప్రయాణిస్తూ పట్టుబడ్డారు. అయితే ఇలాంటి కృషికి ఆమె అంకితభావం సమర్థత దీనిని నిజంగా "రాక్‌స్టార్ ప్రదర్శన" గా మార్చాయి. ఆమె చేసిన అసాధారణ ప్రయత్నాలను రైల్వే అధికారులు గుర్తించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎం.టి.బి.ఎఫ్) ప్రముఖులైన అహ్మద్ పింజారి, మొహమ్మద్ రజాక్, చాంద్ అహ్మద్ లు రుభీనా కు దిల్సే సలాం తెలిపారు. త్వరలో ఆమెకు సన్మానం చేయనున్నారు.




## పాలెంలో ఆతుకూరి మొల్లమంబ జయంతి వేడుకలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 13:

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో కుమ్మరి సంఘం అద్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి శ్రీ ఆతుకూరి మొల్లమంబ 585 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ ఆతుకూరి మొల్లమంబ 16 వ శతాబ్దంలో క్రింది కులాల పట్ల జరుగుతున్న అణిచివేతను ఎదురించి ధనిక కులానికి తప్ప క్రింది కులాలకు అందని విద్యాభ్యాసాన్ని నేర్చుకొని ఆనాటి కాలంలోనే శ్రీకృష్ణ దేవరాయలు ఎదురు తిరిగినా వీర వనిత అని కీర్తించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏనుగంటి సిద్దయ్య,రాజకుమారు,సుఖదేవ్, నరేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# నష్టాల్లో ఐటీ స్టాక్స్..


ముంబై : భారత ఐటీ కంపెనీల షేర్లు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం కుప్పకూలడంతో దేశీయ టెక్ స్టాక్స్ పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార టారిఫ్‌ల ప్రకటన, అమలుతో అమెరికాలో మాంద్యం వస్తుందనే కొత్త భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అక్కడి స్టాక్ మార్కెట్లో పడిపోతున్నాయి. అలాగే అమెరికా మాంద్యంలోకి వెళ్లే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ట్రంప్ సమాధానం దాటవేయడం ఇన్వెస్టర్లను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. అగ్రరాజ్యంలో ఆర్థిక వృద్ధి మందగించిన క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల పడుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ల పని తీరుపైనే భారత ఐటీ స్టాక్స్ ఆధారపడి ఉంటాయి. అమెరికా వృద్ధి నెమ్మదించినట్లయితే భారత ఐటీ కంపెనీల రెవెన్యూ పడిపోతుంది. అందుకే భారత ఐటీ కంపెనీల షేర్లపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఐటీ స్టాక్స్ నష్టాల్లో ట్రేడయ్యాయి. నిఫ్టీ ఐటీ సూచీ 2.2 శాతం తగ్గి 36,826 పాయింట్ల స్థాయికి పడిపోయింది. 2024, జులై తర్వాత ఈ స్థాయికి పడిపోవడం ఇదే తొలిసారి. నిఫ్టీ ఐటీ సూచీలో ఉన్న 10 స్టాక్స్ నెగిటివ్ గానే ట్రేడయ్యాయి. అత్యధికంగా ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు 3.2 శాతం మేర పడిపోయాయి. విప్రో, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, కోఫోర్జ్ వంటి కంపెనీల షేర్లు 1 నుంచి 2 శాతం మేర క్షీణత నమోదు చేశాయి. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికాలో మాంద్యం ముప్పు పొంచి ఉందా? అని అడగగా.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమాధానం చెప్పలేదు. ఇన్వెస్టర్లంతా ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కెనడా, మెక్సికో, చైనా దేశాలపై ప్రతీకార సుంకాలు పెంచడం కన్స్యూమర్ డిమాండ్ తగ్గిస్తోంది. కార్పొరేట్ పెట్టుబడులు సైతం తగ్గుముఖం పడతాయి.

# అమ్మకానికి అదిలాబాద్ సిమెంట్ కంపెనీ

అదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ పరిశ్రమ పరికరాలు అమ్మేందుకు కేంద్రం టెండర్లు పిలిచింది. దీన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులు పునః ప్రారంభించాలని అభ్యర్థిస్తున్నారు. ఒకప్పుడు అది ఆదిలాబాద్ జిల్లా వాసులకు ఉపాధి కల్పించిన పరిశ్రమ. ఆ పరిశ్రమ ప్రారంభమైన కొన్నేళ్ళకే మూతపడింది. ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమను తుక్కులో అమ్మేస్తామంటున్న కేంద్రం- భగ్గుమంటున్న జనంఇంతకీ ఆ పరిశ్రమ మూత పడటానికి గల ప్రధాన కారణమేంటి..? ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్ పరిశ్రమ ఇది. ఈ సిమెంట్ పరిశ్రమ (సీసీఐ) అదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 1977 లో శంకుస్థాపన జరిగింది. 1982లో అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి వెంగళరావ్ చేతుల మీదుగా ప్రారంభం అయింది. మొత్తం 772 ఎకరాల భూమిని స్థానిక రైతుల వద్ద ఎకరానికి 2 నుంచి 3 వేల రూపాయలకు ప్రభుత్వం కోనుగోలు చేసింది. ఇక్కడ 170 ఎకరాల టౌన్‌షిప్ నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. 48.18 మిలియన్ టన్నుల లైమ్ స్టోన్ నిల్వలు, సున్నపురాయి పుష్కలంగా ఉన్నట్టు గుర్తించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో 4000 మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు దక్కాయి. దేశ వ్యాప్తంగా అనేక చోట్ల ఈ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అమ్మకాలు చేసింది. ఈ సిమెంట్‌తో అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టారు. అత్యంత నాణ్యత కలిగిన సిమెంటుగా పేరొచ్చింది. సిమెంట్ పరిశ్రమ కొన్నేళ్లపాటు బాగే నడిచి..తర్వాత వచ్చిన నష్టాలు కారణంగా 1995లో మూతపడింది. అప్పటి నుంచి ఎంతో మంది ఈ సిమెంటు పరిశ్రమను పునః ప్రారంభించాలని ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ అది జరగలేదు. అలా పరిశ్రమ మొత్తం మూత పడటంతో ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. ఎన్నికల వేళ ఆనేక సందర్భాల్లో ఈ సీసీఐ అంశం తెరపైకి వచ్చింది. ఎంతోమంది ప్రజాప్రతినిధులు తమ ప్రభుత్వం వస్తే పునః ప్రారంభిస్తామని హామీలు ఇచ్చారు. 2018లో కేంద్రమంత్రి అమిత్ షా ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం మళ్ళీ వస్తే సీసిఐని పునః ప్రారంభిస్తామన్నారు. అయినా దాని ఊసే లేదు. 2023 ఎన్నికల్లో కూడా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం కోసం ఆదిలాబాద్ వచ్చారు. దాని ప్రస్తావనే తీసుకురాలేదు. దీంతో చాలా మంది నిరాశ చెందారు. అయినా కూడా ప్రజలు అదిలాబాద్‌లో ఎమ్మెల్యే ఎంపి రెండు సీట్లు బీజేపీకే పట్టం కట్టారు. మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పరిశ్రమను పునరుద్ధరించాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు కార్మికులు. ఆ సంస్థ ఆస్తులను విక్రయించాలన్న కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. కేంద్రం ఇటీవల యూనిట్ స్క్రాప్, పరికరాలు విక్రయించడానికి టెండర్లు ఆహ్వానించింది. దీని ప్రారంభ ధర రూ. 43.30 కోట్లుగా నిర్ణయించారు. ఈ నిర్ణయంపై ప్రజలు. ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత




వస్తోంది. ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ సైతం తన చీ ఖాతాలో ట్వీట్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. బిజేపీ స్థానిక ప్రజాప్రతినిధులు సైతం సీసీఐ ఆస్తులను వేలం వేయకుండా నిరోధించడంలో విఫలమయ్యారని, ఎన్నికల హామీని నెరవేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తేలేదని స్థానిక ప్రజలు కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారుయ సీసీఐని పునరుద్ధరించకపోతే భూమిని కేంద్రం రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 1970ల్లో రైతులు నామమాత్రపు ధరలకు భూములు ఇచ్చారన్నారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు భూముల ధరలు విపరీతంగా పెరిగినందున వారి భూములను తిరిగి ఇస్తే న్యాయం జరుగుతుందన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com